ప్రస్తుతం మన విమర్శకులు రెండు రకాలుగా వున్నారు. క్షేమేంద్రుడ్జీ, పండితరాయల్ని గొలుసు చేతికిచ్చినట్లోచెట్టేవారు కొందర్తైతే, ఎదో ఒక విదేశీయ సాహిత్య గ్రంథంహాచి, అప్రమాణాల్లో మనసాహిత్యం గాని, దానికి ఒకే ఒక మార్గం. విమర్శా లేదెమని మంచినీ, చెడ్డని కలిపి తిట్టి సాహిత్యం వృద్ధి పొందాలా?

ఏ పట్టంలోనైనా సాహిత్యానికి ఒరిపిడి రాయి అవసరమే దాని ప్రాముఖ్యం ఈనాడు చాలా ఎక్కువ. సమాజాన్ని దాని అభివృద్ధి క్రమంలో ఒక పెట్టు ఎక్కించాలంటేది మన ప్రయత్నం, దానికి సాధనం మార్క్సిజం.

మార్క్సిజం అంటే ఏమిటి?

మార్క్సిజం అధ్యయనావశ్యకత

ప్రమాణాలూహాక సూత్రాల సంపుటి, అది కొన్నిసూత్రాలను నిర్వచించింది. అవి కేవలం మార్క్సు మతంచేసే కూచ్చుని తన మనస్సులో పుట్టిన అలోచనలను ప్రపంచానికి సమన్వయంచేసి చెప్పినవికావు ప్రపంచాన్ని, ప్రకృతిని, మానవ సమాజాన్ని సమగ్రరూపంలో పరిశీలించి, వాస్తవిక క్రమంలో కనిపించే సామాన్య సూత్రాల్ని నిర్వచించేదు వానిని మనం గతిశర్కసూత్రాలు (Principles of Dialectic materialism) అంటున్నాం. అవి ప్రకృతిని, సమాజాన్ని కూడ వ్యాఖ్యానిస్తాయి. రెంటికీ వర్తిస్తాయి వీనినిపట్టి మనం ప్రకృతీ, మానవ సమాజమూ కొన్ని నియమాల ననుసరించి పరివర్తనలు పొందుతున్న దానినిగా అర్థం చేసుకోగలుగుతున్నాం

తత్వశాస్త్రం చికాకుంన్నీ పరిష్కరించగం' విశుద్ధసత్య విజ్ఞానశాస్త్రం" కాదు, కాకూడదు అనేది మార్క్సు, ఏంగిల్సుల అభిప్రాయం, "విశుద్ధసత్య సత్యాలు" అనేవి వున్నా ఒక్కొక్క చారిత్రక దశలో పరిజ్ఞానంలో వచ్చిన అభివృద్ధి పరిజ్ఞానంలోనయ్యే వుంటాయి. అందుచేత మొత్తంమీద మూర్తీ విశుద్ధసత్యసత్యఅనేది అసలు లేనే లేదనాలి

ఒక చిన్న వుదాహరణ చెప్తా, 1936 ప్రాంతంలో కమ్యూనిస్టుల్ని హింసించాడని ఎందించేవారు అహింసకు కట్టుబడి వుంటూమని వారిచేత ప్రతిజ్ఞ చేయించడానికి ఎంతేనా కవ్వించేవారు

ఈనాడు పరిస్థితి తద్విన్నం, కమ్యూనిస్టులు గాంధీగారిని మించి అహింసా వరులయి పోయారని నిందిస్తున్నారు వారిని హింసా ప్రవర్తుల్ని చెయ్యాలని కవ్విస్తున్నారు

కాని కమ్యూనిస్టులు విమర్శిస్తున్నారు, పోరాటం అన్నదే లేకుండా సత్వ సత్యం కావచ్చు. కాని సాయుధ మ, కాంతి యుతమా? సాయుధమైతే అటం బాంబు తీసుకోవాలా? తుపాకియా? దుర్గుణ్ణ చెలాలనా? విల్లుఅంబులు తీసుకోవచ్చా అనేది ఏ పట్టంలోను "విశుద్ధ సత్యాలు"లు కాజాలవు

ఇదెల్లా తేల్చడం? చరిత్రలో మనకి అలా ఇలా కూడ జరిగిన వుదాహరణలు బొరుకుతాయి మార్క్సిస్టు సాహిత్యం నుంచి ప్రతి పక్షమూ తోలేదు సాక్ష్యం తెస్తున్నారు

మరి యీ సత్యం తేలడం ఎల్లాగ? గొంతుపట్టి, కండపట్టి మాత్రమేనా?

మార్క్సిజం ప్రమాణాన్ని నిర్ణయించడానికే కాదు, దానిని మార్చేందుకు కూడా ఒక సాధనమే. అందుచేత మార్క్సిజానికి ఎరీక్ష చారిత్రక పోరాటంలో వుంది అదే దానికి గీటురాయి

సాహిత్యానికి సంబంధించినంతవరకు వస్తువు మార్క్సిజం అని అంగీకరించేశ. మనం ప్రాసేది సమాజాన్ని ముందుకు తీసుకుపోగలదీ, మెట్టెక్కించగలదీ అవునో, అభివృద్ధి పట్టించేది అయితే- తో కేడ్ నో నర్చించడం ముఖ్యం అందుకే విమర్శసాహిత్యం మొత్త ప్రక్రియ తీసుకోవాలదం.

వస్తు, శిల్ప సమానప్రాధాన్యం

ఇప్పుడూ విమర్శ వస్తూంది. అది భూమ్యంగానేలేదు కాని, సరియైనవిధంగా నడవటంలేదు. ప్రధానంగా విషయంమీద కన్న వ్యక్తులమీదా, గ్రూపులమీదా కేంద్రీకరణం ప్రధానంగా వుంది. అ

"గాంధీ పుట్టిన దేశం"లో ఆనందమోహన్, లత, త్యాగరాజు

చిత్రసమీక్ష

గాంధీ పుట్టిన దేశం

ఈ దేశాన్ని బుద్ధుడు మొదలు గాంధీ జయంతి, నూతననటీనటులు, శ్రమిల, లత, వరకు ఎందరో నాయకులు మరమ్మతు చేశారు," కాని దేవుడు గీసిన తరతమభేదాల గీతను ఎవరూ చెరపలేక పోయారని విశ్వ వీగే తంతకావరానికి, "శ్రామికశక్తి చరిత్ర గతిని మార్చుతుందని" తన జవాబు చెప్పిన సందేశాత్మక చిత్రం జయప్రద ఆర్ట్ పిక్చర్స్ వారి "గాంధీ పుట్టిన దేశం"

గాంధీ పుట్టిన దేశంలో నల్లడబ్బు వరదకు గురిగానీ ప్రాంతమంటూ లేదు. పేదరికం, కరువు కాటకాలవల్ల పిల్లలు వారని వ్రేదేశ మంటూ లేదు.

మన గాంధీ పుట్టిన దేశంలో పంటల కొరతలేదు. అక్రమంగా నిల్వచేసి దానిని దొంగదొడుగా అమ్ముకొనే వ్యాపారులు కోల్లలు. ఇవి అక్రమమని వానిని బయటికిలాగేవారిని దుంతగుంపి, దొంగలనీ శాంతిభద్రతలపేరుతో అరెస్టుచేసిన సంఘటనలు కూడా అపీనికి, అశ్రితపక్షపాతం, అహేరవ స్తువుల ధరలు మారిరిగా పెరిగిపోతున్నాయి.

భార్యతను తార్చి సుబపడేవారు, భార్యను అర్చబోయి భార్య చేతిలోనే హతమైనవారు వైలుపాలై భార్యలను కోల్పోయిన అభాగ్యులు "భారత స్త్రీ పాతివ్రత్యం" అని నెత్తిన నోరు పెట్టుకొని అరచే మన గాంధీ పుట్టిన దేశంలో ఎందరో?

ఒక కోర్టు కార్మిక అనుకూల తీర్పు, మరో కోర్టు స్టే అర్థరిస్తూ కార్మికులను మాడ్చివంపుతున్న మన గాంధీ పుట్టిన దేశం వ్రేదేశంలో మమత, సమతల సందేశమిచ్చే అక్షయపాత్ర!

సాయిని గంగాతీర్థం మాదిరిగా సేవించే వారు, శ్రీ శీలానికి నోట్ల దండతో వెలకట్టేవారు, నోట్ల ముమ్మరం వున్న ఈ దశలో పైసా కూడా సంపాదించలేని విద్యార్థులు ఎక్కడ పట్టినా ధారుణకాండ మన పవిత్ర భారతావనిలో.

"గాంధీపటంనెత్తిన వ్రేలాడుతున్నా వాస్తవ మేమిటో తెలుసుకోలేక పోయారా అమ్మా" అని కడుపు పంటకు యావజీవశిక్ష పడగా జడ్జీవద్ద హెచ్చిల్లిన తల్లులెందరో మన దేశంలో. శాంతి సహనాలను వక్రీకరించి చెప్పే ఎడవాదనలు, విప్లవాన్ని వక్రీకరించి చెప్పే పెడధోరణులు సమస్యలకు పరిష్కారం కావు. ఎరేమిటి కార్మిక శక్తి చరిత్రగతిని మార్చుతుంది.

ఇటువంటి ఇతివృత్తాన్ని తీసుకొని చిత్రాన్ని నిర్మించారు డాక్టర్ దేవ్రాకరరెడ్డి.

వ్రజా న్యాయవాది మధుగా డాక్టర్ రుద్రభట్ల రెడ్డి, ఫ్యాక్టరీ మేనేజర్ గిరిబాబుగా త్యాగరాజు, శివయ్యగా కృష్ణంరాజు ఇంకా

తెలుగు చిత్రాలకు అవార్డులకై ఎంట్రీలు

1972 వ సంవత్సరానికి తెలుగులో నిర్మించబడ్డ ఫీచర్, డాక్యుమెంటరీ, సైన్టిఫిక్ చిత్రాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవార్డులకొరకు, ఎంట్రీలు కోరబడుతున్నవి. ఎంట్రీలకై రెక్టర్ అక్రెడిటేషన్ సర్టిఫికేట్, పబ్లిక్ రిలేషన్స్ అండ్ టూరిజం, మెంబర్-కన్వీనర్ స్టేట్ అవార్డ్సు సబ్ కమిటీ, గవర్నమెంట్, హైదరాబాద్-500001 కు అక్టోబర్ 1 నాటికిగాను, అంతకుముందుగాని చేరాలి.

నిబంధనల ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లో గాని, భారతదేశంలో మరెక్కడా గాని తెలుగులో నిర్మితమైన ఫీచర్ ఫిల్మ్‌లు, ఆంధ్రప్రదేశ్‌లో నిర్మితమైన డాక్యుమెంటరీ, సినిమా, సైన్టిఫిక్ చిత్రాలకు అవార్డులు పొందడానికి అర్హమైనవి. తెలుగు ఫీచర్ ఫిల్మ్‌లకు దరఖాస్తు ఫారాలతో రు. 100 చలానా జతపరచాలి.

ఇతర వివరాలను పైన పేర్కొనబడిన చిరునామాకు వ్రాసి తెలుసుకొనవచ్చును.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ నలహాదారు శ్రీ హెచ్.సి. శరీన్ తెలుగు సినిమా ప్రొడ్యూసర్స్‌ను మద్రాసు సినిమా చాంబర్‌లో కలుసుకున్నప్పటి దృశ్యం

సినిమా

వింతకథ

నిర్మాత వి. చక్రపరరావు, శ్రీ కాళేశ్వరీ ఎంటర్‌ప్రైజెస్ పతాకం కింద యువ దర్శకులు శ్రీ కె. ఎస్. జోస్ దర్శకత్వంలో నిర్మిస్తున్న తొలి చిత్రానికి 'వింత కథ' అని పేరు పెట్టారు.

ఒక అబ్బాయి మరో అమ్మాయి ఎంతగానో ప్రేమించుకొని ఒకర్నొకరు అర్థం చేసుకున్నామనుకొని పెళ్ళిచేసుకున్నారు. అయితే పీకిద్దరు తాము అనుకున్నది పొందలేక పోవడంతో యిద్దరిమధ్యా అడ్డుగోడలు లేచాయి. భర్తనివరీత ప్రవర్తనను అర్థం చేసుకోలేకల అమ్మాయిఆరాటపడిపోయింది.

మనస్తత్వ చిత్రణ ప్రధానంగా గల ఈ చిత్రంలో కృష్ణ, వాణిశ్రీ నాయకా,నాయికులుగాను, గుమ్మడి, పి. వెంకటేశ్వరరావు, లీలారాణి మున్నగువారు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు.

సంభాషణలు: ముళ్ళపూడి వెంకట రమణ, పాటలు: దేవులపల్లి కృష్ణశాస్త్రి, ఆరుద్ర, సంగీతం: పుహళేంది, తిరుపతి రాజశ్రీ.

జుగ్గు

వగలు ఘరానాగా బ్రతికుతూ రాత్రులు "జుగ్గు" పేరుతో దొంగతనాలు చేస్తున్న యువకుని కథ "జుగ్గు".

అదే సర్వమోడ్ ఏలిన్ హేమమాలిని, ధర్మేంద్ర, ప్రాణ్, ప్రేమ్‌నాథ్ పాత్రలు, మన్ మోహన్‌రాజ్ మెహరాసోనియానవాసి,నజీర్ హుసేన్, జయశ్రీ టి. మెహమూద్, సుజిత్ కుమార్‌లతో దర్శక నిర్మాత వ్రమోద్ చక్రవర్తి ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన హిందీ చిత్రం "జుగ్గు" ఇతివృత్తం.

ఎస్. డి బర్మన్ సంగీతం సమకూర్చిన యీ చిత్రాన్ని రాజశ్రీ వారు విడుదల చేస్తున్నారు.

—జనార్దనరెడ్డి

"మెసరుబాబు"లో శోభన్‌బాబు, శ్రీధర్

పసిహృదయాలు

"ఇక రష్యా వెళ్ళవలసిన పనిలేదు" అన్నారు వేణు...ఏదో జరుపు దిగిపోయి నట్లుగా.

"ఏం . ఎందుకు" అడిగింది రాధ.

"నేను తండ్రిని కాలోతున్నానుగా"

"చూస్తే బిడ్డను మీరే కనేలావున్నారే"

"కనకపోయినా కనే . . తన్నెతల్లిని దగ్గరుండి కాపాడుకోవద్దూ!"

"అంటే..."

"అంటే, యీ పరిస్థితుల్లో రష్యా వెళ్ళడం జరగదు."

'జరిగి తీరాలి - ఏమండి నాకోసం కాకపోయినా రేపు పుట్టబోయే మన బిడ్డకోసమైన జరిగితీరాలి" బ్రతిపాదించింది రాధ.

"ఏం . . . . ఎందుకు ?

"మా నాన్న రష్యావెళ్ళి తప్పుకొచ్చిన పెద్ద డాక్టరని, మనబాబు గొప్పగా చెప్పుకోవద్దూ ?

"వాడు గొప్పలు చెప్పుకోవడకోసం నేను సీట దూరం కావాలేమిటి ?"

అన్నెల్లకదా కాలంగడ్డిగా తిరిగిపోతుంది. మంచివారు, నా మాట కాదనరట పెడజాతని చెప్పండి ? లాలనగా అడిగింది రాధ, "నలో రాధా నీకోసం నేనేమైనా చేస్తాను" అన్నాడు వేణు.

వేణు, రాధలుగా కృష్ణ, చంద్రకళ నటించిన ఈ సన్నివేశం మీనా మూవీస్ సమర్పించిన పవిత్ర ప్రొడక్షన్స్‌వారి "వనిహృదయాలు" చిత్రంలోనిది. ఈ చిత్రంలో ఇంకా జమున, రామకృష్ణ, దేవి సుమతి, మాస్టర్‌రాము మొదలగువారు నటిస్తున్నారు. స్క్రీన్ ప్లే దర్శకత్వం: ఎం. మల్లికార్జునరావు, నిర్మాతలు: రామవయ్య, భానుమతి. రిలీజ్: సవయుగ.

అన్నోనీ

బాలీ అవార్డు పొందిన సంజీవకుమార్, లీనా చందావార్కర్, బిందు, పద్మఖన్నా, కామినీకౌశల్, మన్‌మోహన్, అస్రాణి, పైస్‌కార్, సత్యేంద్రకపూర్, బోల్బన్, శశికిరణ్ మున్నగు వారితో కింగ్‌ప్రొడక్షన్సు ఎవిటాలర్ దర్శకత్వంతో నిర్మించిన ఈస్ట్‌మన్‌కలర్ హిందీ చిత్రం 'అన్నోనీ జుర్ అనే ఉన్మాది - దాక్తరీ ఫిడ్డిమర్ ఉన్మాద చికిత్సాలయంనుంచి పారిపోయి, ఎస్టేట్లో డాక్టర్ రేజ అనుపత్రి చేరుకున్న ఏడవ సంభవించిన విచిత్ర పరిణామాలను వివరిస్తుంది.

డాక్టర్ బాలకృష్ణ మాటలు, వర్మ మల్లిక్ పాటలు వ్రాసిన యీ చిత్రానికి లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీతదర్శకులు.

ఆంధ్రలో సెప్టెంబర్ 2 వ వారంలో వెరైటీ ఎక్చేంజ్ విడుదల చేస్తున్న చిత్రమిది.

పాంచ్ దుష్మన్

మనుసరంగ్, రాజీ, ప్రాణ్, ప్రేమ్ చోప్రా, వినోద్‌ఖన్నా, మన్‌మోహన్, శత్రుఘ్నసిన్హా, అయిగా ఇరాని, మహమూద్, దుర్గాఖోటె, హెలెన్, నజీర్ హుసేన్ మున్నగు వారు నటించిన ఈస్టుమన్ కలర్ హిందీ చిత్రం యిది.

మనుసరంగ్ డైరెక్షన్ చేసిన ఈ చిత్రానికి ఆర్. డి. బర్మన్ సంగీత దర్శకుడు ఎస్. ఎస్. పిలింస్ వారు విడుదల చేస్తున్నారు.

ఉత్తరాళి శారదకు మద్రాసులోనితెలుగు సినీ నటుల సన్మానం - సభలో ఒక దృశ్యం

'శారద' శతదినోత్సవం

అన్నపూర్ణ సినీఎంటర్‌ప్రైజెస్‌వారి 'శారద' చిత్రం ఏడుకేంద్రాలలో వంద రోజులు ప్రదర్శింపబడిన సందర్భంగా అగస్టు 19 వ తేదీన మద్రాసులోని హోటల్ అశోకాలో శతదినోత్సవ సభ జరిగింది. జస్టిస్ టి. రామప్రసాద్ అధ్యక్షత వహించారు. అభినేత్రి సావిత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చిత్రపరిశ్రమలోని నటీనటులు, దర్శక, నిర్మాతలు పాత్రధారులతో సభా ప్రాంగణం క్రిక్కిరిసి పోయింది.

ప్రముఖ అభ్యుదయ కవి డా॥ సి. నారాయణరెడ్డి ముఖ్య అతిథులను, చిత్రానికి సంబంధించిన నటీనటులను, సాంకేతిక నిపుణులను వేదిక మీదికి ఆహ్వానించారు. నిర్మాతలు శ్రీయుతులు క్రాంతికుమార్, రామచంద్రారావుగారిని పుష్పమాలలం కృతులను గావించారు.

నేపథ్య గాయకుడు శ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం ప్రార్థనా గీతంతో సభ ప్రారంభమైంది సాధ్యక్షులు జస్టిస్ శ్రీ రామ ప్రసాద్ చిత్రంలోని బాగోగులు గురించి సవివరంగా వివరించారు.

తదనంతరం శ్రీ శోభన్‌బాబు, శ్రీమతి శారద, శ్రీయుతులు సత్యన్నారాయణ, అల్లు రామలింగయ్య, రావు గోపాలరావులు, చిత్ర దర్శకులు శ్రీ కె. విశ్వనాథ్ తదితరులు ప్రసంగించారు.

తర్వాత కళాకారులకు సాంకేతిక నిపుణులకు, అన్న పూర్ణ సినీ ఎంటర్‌ప్రైజెస్ ఎంప్లమ్‌కోకూడిన మెమెంటోలను శ్రీమతి సావిత్రి అందచేశారు

అనంతరం శ్రీ క్రాంతి కుమార్ తమ చిత్రనాయికి తోడ్పడినవారందరికీ పేరు పేరున కృతజ్ఞతలుతెలిపి వందన సమర్పణ చేశారు.

వినిమయదారుల సహకార సంఘాలకు రు. 75 లక్షలు

5 వ పంచవర్ష ప్రణాళికలో

హైదరాబాదు, ఆగస్టు 29

ఐదవ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్ర ప్రదేశ్ వినిమయదార్ల సహకార సంఘాల ఫెడరేషన్ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం రు. 75 లక్షలు కేటాయించింది.

ఫెడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ తుర్లపాటి హనన్ నేడిక్కడ పైవిషయాన్ని తెలియ చేశారు.

ఈ సంవత్సరం రాయలసీమలో ఒకటి, ఆంధ్ర ప్రాంతంలో ఒకటి ఫెడరేషన్ బ్రాంచీలను నెలకొల్పనున్నట్లు ఆయన చెప్పారు. ప్రతి సంవత్సరం ఒక్కొక్క బ్రాంచీకి రు. 75 వేలు ఖర్చవుతాయని ఆయన తెలిపారు.

ఏలూరు, కడపలలో ఈ సంవత్సరం సూపర్‌బజారులు ఏర్పాటు చేయబడతాయని, ఒక్కొక్కదానికి రు. 2.5 లక్షలు వ్యయమవుతుందని ఆయన చెప్పారు

మాంటిస్సోరి మహిళా కళాశాల ప్రథమ వార్షికోత్సవం

విజయవాడ, ఆగస్టు 30

మాంటిస్సోరి మహిళా కళాశాల ప్రథమ వార్షికోత్సవం నేడిక్కడ ఉత్సాహ పూరిత వాతావరణంలో జరిగింది.

వార్షికోత్సవ సభకు ప్రధాన అతిథిగా విచ్చేసిన, నా రేవ్ మాజీ భారత రాయబారి శ్రీయుత్ వి రావు ప్రసంగిస్తూమాంటిస్సోరి కళాశాల ప్రత్యేకంగా గల సౌలభ్యాన్ని కళాశాలకు లభించేలా చూడగలనని హామీ యిచ్చారు. డాక్టర్ శాంతిస్సోరి బోధన పద్ధతులను నిలబెట్టాలని కోరారు కళాశాల ప్రతిష్ఠను పెంచుతున్న శ్రీమతి కోటేశ్వరమ్మను ఆయన అభినందించారు.

ప్రిన్సిపాల్ శ్రీమతి కోటేశ్వరమ్మ కళాశాల నివేదికను సమర్పించారు. 20 మంది విద్యార్థులతో ప్రారంభమైన తమ నర్సరీ స్కూలు నేటికి 2060 మంది విద్యార్థులతో మహిళా కళాశాలస్థాయికి చేరుకున్నదన్నారు.

ఈ సభకు కళాశాల కార్యదర్శి శ్రీ కె.వి. యన్. ప్రసాదరావు అధ్యక్షతవహించారు. శ్రీ వి. వి. కృష్ణారావు ప్రధాన అతిథిని పరిచయం చేశారు. విద్యార్థి యూనియన్ అధ్యక్షురాలు కుమారి కె. ఆనంద లక్ష్మి తమ యూనియన్ కార్యకలాపాలు వివరించారు.

శ్రీమతి యన్. రేణుకారావు విద్యార్థినులకు బహుమతులు పంచిపెట్టారు అనంతరం వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి. (వి. వి)

సభలు-సమావేశాలు

పశ్చిమ గోదావరిజిల్లా యువజన సమాజ్య కార్యకర్తల సమావేశం 2.9.73 మధ్యాహ్నం ఒంటిగంటకు ఏలూరు పార్టీ ఆఫీసులో జరుగుతుంది.

స్పెషల్ మెటల్స్ అల్లాయిస్ ఫ్యాక్టరీ ఉత్పత్తి

5 సం.లలో ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 30

హైదరాబాదులోని స్పెషల్ మెటల్స్ అండ్ అల్లాయిస్ ఫాక్టరీ 5 సంవత్సరాలలో ప్రాయోగిక ఉత్పత్తిని ప్రారంభిస్తుందని రక్షణశాఖ స్టేట్‌మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా నేడు లోక్‌సభలో చెప్పారు.

అల్లాయిస్ ఉత్పత్తి కూడా ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి కార్యక్రమంలో ఉందనీ, వైమానిక పరిశ్రమ, ఎలెక్ట్రానిక్స్ పరిశ్రమల అవసరాలను తీర్చడం జరుగుతుందనీ అతిథి న్నట్టుమంత్రి, శ్రీ రాజ్‌దేవ్‌సింగ్ ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

అణు విద్యుత్కేంద్రం ఉత్పత్తి

తారాపూర్ అణు విద్యుత్కేంద్రం 1973 జులై నాటికి 6,750 మిలియన్ల యూనిట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసిందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు రాజ్యసభలో తెలిపారు

200 మెగావాట్ల ఉత్పాదకశక్తిగల రాజస్థాన్‌లోని విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు మొదటి యూనిట్ కూడా ఈ సంవత్సరాంతంలో ఉత్పత్తి ప్రారంభించవచ్చునని అమె శ్రీ ఎం. కె. మెహతా ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

రాజస్థాన్‌లోని రెండవ యూనిట్ 1975 లోనూ, మద్రాసు అణు విద్యుత్కేంద్రం రెండు యూనిట్లూ 1978-79 సంవత్సరాల్లోనూ పూర్తవుతాయనీ, అవి పూర్తయిన కొద్దీ నెలలకే ఉత్పత్తిని ప్రారంభిస్తాయనీ ప్రధాని తెలిపారు.

ధరలవిషయంలో పత్రికలను నిర్బంధించడంలేదు

పేజీల సంఖ్య కనుగుణంగా ధర ఉండాలని పత్రికలను నిర్బంధించడంలేదని సమాచార, రేడియోశాఖ ఉపమంత్రి శ్రీ ధర్మవీర్ సింహ్ చెప్పారు

న్యూస్ ప్రింటు కొరతవల్ల పేజీలు తగ్గించవలసి వచ్చిన సందర్భంగా పత్రికల ధరలను తగ్గించాలని నిర్బంధించలేదని ఆయన చెప్పారు.

కుటుంబనియంత్రణ

నాలుగవ పంచవర్ష ప్రణాళికలో కుటుంబ నియంత్రణకు రు. 330 కోట్లు పెట్టబడిందని, 5 వ పంచవర్ష ప్రణాళికలో రు. 560 కోట్లు అర్థ పెట్టనున్నట్లు ప్రణాళికా శాఖ స్టేట్‌మంత్రి శ్రీ మోహన్ ధారియా శ్రీ వి. సత్యనారాయణ ప్రశ్నకు సమాధానమిస్తూ రాజ్యసభలో తెలిపారు

భారతసినీకళాకారుల డిటెన్షన్

డబ్బుతీసుకుని సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వడానికి లండన్ వెళ్ళిన 16 మంది భారత సినిమా కళాకారుల బృందాన్ని బ్రిటిష్ ప్రభుత్వం లండన్ ఎయిర్ పోర్టులో డిటెయిన్ చేసిందని విదేశ వ్యవహారాల శాఖ స్టేట్ మంత్రి శ్రీ సురేంద్ర పాల్ సింగ్ లోక్‌సభలో తెలిపారు. వీరికి వర్క్ పర్మిట్లు లేకపోవడం వల్ల యిలా జరిగిందని చెప్పారు.

కళాకారులకు ఎయిర్ పోర్టు సమీపంలో ఉన్న హోటల్‌లో బస ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు.

ఒకరోజు తర్వాత ఈ ప్రదర్శనల నిర్వాహకులు హామీపై కళాకారులను నగరంలోకి వెళ్ళడానికి అనుమతించినట్లు ఆయన తెలిపారు.

అన్నపర్రు పాఠశాల ఆదర్శం

ఎస్. ఎస్. సి. పరీక్షలో నూరుశాతం ఫలితాలు

అన్నపర్రు, ఆగస్టు 30

గుంటూరుజిల్లా అన్నపర్రు గ్రామంలోని కొల్లా సుబ్బయ్య-రాధమ్మ జిల్లా పరిషత్ హైస్కూల్ మొన్న జూలైలో జరిగిన ఎస్. ఎస్. సి పరీక్షల్లో నూరుశాతం ఫలితాలను సాధించింది. పరీక్షకు హాజరైన 12 మంది విద్యార్థులూ ఉత్తీర్ణులయ్యారు.

ప్రజాస్వామ్య రక్షణకు పంచాయతీరాజ్ వ్యవస్థ అవసరం

శ్రీ జె. పి. రావల్ ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 29

ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టపరచాలని ఉత్తరప్రదేశ్ పంచాయతీరాజ్‌పై, ఉన్నతాధికార కమిటీ చైర్మన్ శ్రీ జె. పి. రావల్ నేడిక్కడ తెలిపారు.

ఆ ఉన్నతాధికమిటీ కమిటికి చెందిననలుగురు సభ్యుల బృందం ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో సర్యటిస్తూ, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్‌మండలిలో పత్రికాగోష్ఠి జరిపారు.

కొన్నిఅభివృద్ధి కార్యకలాపాలనిర్వహణకై పంచాయతీరాజ్ సంస్థలకు,కొన్నిఅధికారాలను, బాధ్యతలను అప్పగించిన దృష్ట్యా, వాటిని అమలు జరిపేందుకు, తగిన యంత్రాంగాన్ని వనరులను ఏర్పాటు చేయవలసి వుందని అన్నారు.

పశ్చిమబెంగాల్, బీహారు, మహారాష్ట్ర, గుజరాత్‌లలో పంచాయతీరాజ్ వ్యవస్థ పరిశీలనకై ఆ కమిటీ పర్యటన కార్యక్రమాలను పూర్తి చేసుకుంది.

ఈ కమిటీ మన రాష్ట్రంలో మరో రెండు రోజులు వుంటుంది. నాగార్జునసాగర్,మహబూబ్‌నగర్, తిరుపతి నందర్శించి, అక్కడి నుండి తమిళనాడు వెళుతుంది.

స్కైలాబ్ కోసం ఆంధ్రశాస్త్రజ్ఞుని కృషి

శ్రీ జక్కంపూడి సుబ్బారాయుడు

నూరాలేళ్ళ క్రితం న్యూయార్కు, అల్బనీనగరాలకు చెందినకొందరుప్రముఖులు న్యూయార్కు రాష్ట్ర రాజధాని అగు అల్బనీ నగరంలో ఒక జగోళ వేధశాలను నెలకొల్పారు. అదే డడ్లీ అబ్జర్వేటరీ, ప్రపంచ చేటు విదాంతో పనిచేస్తున్న ఈ వేధశాల నేడు అమెరికన్ స్కైలాబ్ పరిశోధనలో ఒక ముఖ్య భూమిక నిర్వహిస్తున్నది.

స్కైలాబ్ చేస్తున్న 270 శాస్త్రీయ ప్రయోగాలలో మూడు ప్రయోగాలను యీ అబ్జర్వేటరీ రూపొందించింది. ఈ మూడు ప్రయోగాలలో ఒకదాన్ని చేసినవారు శ్రీ జక్కంపూడి సుబ్బారాయుడు. వీరిది నెల్లూరుజిల్లా తిమ్మసముద్రం.

దాదాపు ఆరేళ్ళుగా అమెరికాలో వుంటున్న శ్రీ సుబ్బారాయుడు 1972 లో డడ్లీ అబ్జర్వేటరీలో శాస్త్ర ప్రయోగాల కార్యక్రమం పరిశీలకునిగా చేరారు.

డడ్లీ అబ్జర్వేటరీ యింకా అనేక శాస్త్ర ప్రయోగాలను చేస్తున్నదని శ్రీ సుబ్బారాయుడు చెప్పారు ఇటీవలనే సూక్ష్మ ఉల్కలను సేకరించే నిమిత్తం భూమికి 80,000 అడుగుల ఎత్తున మెగలాన్ బెలూన్‌ని అస్ట్రేలియాలో ఈ అబ్జర్వేటరీ వారు ఎగురవేసారు. అది దక్షిణార్ధగోళం మీద విహరించి తిరిగి అస్ట్రేలియా ఏరియాలో దిగింది.

నేషనల్ సైన్సు ఫౌండేషను, నాసా ఇచ్చే కాంట్రాక్టు క్రింద పని చేసే ఈ వేధశాల రూపొందించిన మూడు స్కైలాబ్ శాస్త్ర ప్రయోగాలు లివి.

1. భూ ఉపరితలం మీద ఎడే గ్రహణ వ్యాపకాలను సిద్ధాంతీకరించడం సూర్య, చంద్ర, భూగ్రహ కూటమి సిద్ధాంతాన్నను సంధించటం, చంద్ర గ్రహాల సూర్య పరిభ్రమణం ఎట్లా జరుగుతున్నదీ నిర్ణయించారు. ఈ పరిశీలన ద్వారా సౌర ప్రభుత్వ, సోలార్ కరోనా, (సౌర తేజోవలయం), అందుకు సంబంధించిన తదితర అంశాలను గురించి తెలుసుకోవచ్చు.

2. అంతరిక్షంలో మంచు స్ఫటికాల పరిశీలన అంతరిక్షంలో ఏర్పడిన నిర్దిష్ట ప్రమాణపు మంచు స్ఫటికాలు ఆకారరూపంలో అదృశ్యం కాకుండా ఎంతసేపు ఉంటాయో నిర్ధారీకరించటం ఈ ప్రయోగ లక్ష్యం. ఈ ప్రయోగాన్ని రూపొందించిన వారు శ్రీ సుబ్బారాయుడు. ఒక వ్యోమ స్యందనం నుంచి బయటికి వచ్చిన నీటి ఆవిరి దాని ద్వారందగ్గర తుషీభవిస్తుంది. ఎక్కువ ప్రమాణంలో ఇట్లా నీటి ఆవిరి తుషీభవించినట్లయితే, మందసంస్థితికరణకు సంబంధించి కొన్ని ఇంజనీరింగు సమస్యలు ఏర్పడతాయని శ్రీ సుబ్బారాయుడు చెప్పారు. ఇందువల్ల మందసందారితప్పే ప్రమాదం ఉన్నది. స్యందనం ద్వారందగ్గర ఏర్పడే ఈ మంచు స్ఫటికాలను తొలగించటం ఎట్లా అనే విషయంలో ప్రయోగించి ఈ సదరశాస్త్రమును ఉపయోగించుకొనవచ్చును.

3. మూడవది స్కాటరింగు ఎక్స్‌పెరిమెంటు. స్కైలాబ్ కవచం వగిలిన కారణంగా సోలార్ ఏర్‌లాక్ అమిత వేడికి గురి అయినందున దానిపై హ్యోమగాములు గొడుగులాంటి కప్పును అమర్చినందువల్ల యీ ప్రయోగాన్ని చేయటానికి వీలు లేకపోయింది. సోలార్‌ఏర్‌లాక్‌పై సూర్యరశ్మి నేరుగా పడినప్పుడే దీన్ని చేయటానికి వీలౌతుంది. ఈ ప్రయోగమే గనుక జరిగినట్లయితే అంతరిక్షంలో ధూళి ఉనికిని అంచనా వేయగల్గి ఉండేవారని శ్రీ సుబ్బారాయుడు చెప్పాడు.

డడ్లీ అబ్జర్వేటరీ నిర్వహణకు దర్శకర్తల బోర్డు ఒకటున్నదని ఆయన అన్నారు. ఎస్. ఎస్. ఎఫ్ నాసా, కొందరు దాతలు ఇచ్చే విరాళాలనుంచి దీనికి నిధులు లభిస్తాయి. ప్రస్తుతం దీనికి అనుబంధంగా ఒక రేడియో టెలిస్కోపునుకూడా నిర్మిస్తున్నారు

డడ్లీ అబ్జర్వేటరీలో న్యూయార్కు స్టేట్ యూనివర్శిటీకి కూడా సంబంధం ఉన్నదని శ్రీ సుబ్బారాయుడు చెప్పారు. ఈ యూనివర్శిటీ ప్రొఫెసర్లు పరిశోధన, ప్రయోగాల కోసం ఈవేధశాల సదుపాయాలను ఉపయోగించుకొంటారు

ఈ వేధశాలలో శ్రీ సుబ్బారాయుడు డిజిటల్ కంప్యూటర్‌కి సంఖ్యాపద్ధతులను రూపొందిస్తుంటారు. ఈ కంప్యూటర్ పద్ధతుల ద్వారా భూ ఉపరితలంమీద గ్రహణాలను వివిధ స్థాయిలలో వ్యక్తీకరించి వాటి స్వరూపాలను,ప్రమాణాలను సిద్ధాంతీకరిస్తుంటారాయన.

శ్రీ సుబ్బారాయుడు (వయస్సు 35 సంవత్సరాలు) ఆంధ్రా యూనివర్శిటీలో ఉల్కాశాస్త్రం, సాగరశాస్త్రాలలో ఎం. ఎస్. డిగ్రీ (1963) తీసుకొని కొన్నాళ్ళపాటు మదనపల్లె బిసెంట్ తియొసాఫికల్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేసిన తరువాత పూనాలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీలో సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంటుగా చేరారు. తరువాత 1968 లో అమెరికా వెళ్ళి టలహాసీ (ఫ్లారిడా) లోని ఫ్లారిడా స్టేట్ యూనివర్శిటీలో వదివి జగోళశాస్త్రం (మెటియోరాలజీ)లో ఎం. ఎస్ డిగ్రీ తీసుకొన్నారు. 1972 లో న్యూయార్కు స్టేట్ యూనివర్శిటీ (అల్బనీ)లో ఎట్మాస్ఫిరిక్ శాస్త్రాలలో ఎం. ఎస్. డిగ్రీ తీసుకొన్నారు.

మీ భావి కార్యక్రమం ఏమిటని అడగగా కొన్నాళ్ళ తరువాత ఇండియావచ్చి భారత వ్యోమ పరిశోధన కార్యక్రమంలో పని చేయాలనుకొంటున్నానని శ్రీ సుబ్బారాయుడు చెప్పారు. ఇండియా, అమెరికాల మధ్య వ్యోమ పరిశోధనలో సహకారానికి మంచి అవకాశాలున్నాయనికూడా ఆయన అంటున్నారు. అమెరికాలో యువ శాస్త్రజ్ఞులకు గల అపార అవకాశాలను గురించి ఆయన పేర్కొన్నారు. "శాస్త్రజ్ఞులు దేశ సరిహద్దులను అతిక్రమిస్తారు. అతను చేసే పరిశోధనా ఫలితాలు విశ్వజనీనమైనట్టివి. ఈ మహా విశ్వమే అతని పరిధి" అంటారాయన

శ్రీ సుబ్బారాయుడు భార్య శ్రీమతి విజయకుమారి కూడా అల్బనీలోని మార్బ్యు వెదర్ కంపెనీలో కీ పేస్ ఆపరేటర్‌గా పని చేస్తున్నది. ఈమె ఆంధ్రా యూనివర్శిటీ పట్టభద్రురాలు, మార్బ్యు వెదర్ సైన్సు మిర్యాడ్ అనుబంధ సంస్థ, న్యాయశాస్త్ర గ్రంథాలను ప్రచురించే సంస్థ. ఇది అల్బనీ ప్రాంతంలో అమెరికన్, భారతీయ కుటుంబాల మధ్య సుహృద్భావ సంబంధాలున్నాయని శ్రీ సుబ్బారాయుడు చెప్పారు. ప్రతి ఆగస్టు 15 భారత స్వాతంత్ర్య దినం నాడు భారతీయ కుటుంబాలవారు అమెరికన్ కుటుంబాలవారిని తమ యింటికు ఆహ్వానిస్తుంటారనీ, అలాగే ప్రతి జూలై 4 అమెరికన్ స్వాతంత్ర్య దినంనాడు అమెరికన్ కుటుంబాలు భారతీయ కుటుంబాలవారిని ఆహ్వానిస్తుంటాయని ఆయన అన్నారు.

తణుకు యస్. బి, యస్, స్త్రీల ఓరియంటల్ కళాశాల

తణుకు, ఆగస్టు 30

శ్రీ బాలసరస్వతి శ్రీ సమాజం, 1968 సంవత్సరంలో స్త్రీల ఓరియంటల్ కళాశాల ప్రారంభించి నడుపుచున్నది. స్త్రీలకు సంస్కృత విద్యాభ్యాసమునకు ప్రోత్సాహము ఇచ్చుటకు, ఉచిత వసతి సదుపాయములు కల్పించబడినవి. ఓ. యస్. యస్. సి. ఆంధ్ర విశ్వవిద్యాలయ ఎంట్రెన్స్ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థినిలు 10-9-73 వ తారీఖులోపల కాలేజీలో ప్రవేశించి ఈ సదరశాలమును ఉపయోగించుకొనవచ్చును.

దేగలవారిపాలెంలో చోరీ

కొత్తపేట, ఆగస్టు 30

తూర్పుగోదావరిజిల్లా కొత్తపేట తాలూకాకు చెందిన దేగలవారిపాలెంలో ఈ నెల 18 వ తేదీన శ్రీ దేగాల తాతబ్బాయి అనే పేద రైతు యింటిలో దొంగలువడి రు. 500, నాలుగు కాసుల బంగారం దొంగిలించారు. వ్యవసాయపు పెట్టుబడిలేకుండా పోయినందువల్ల ఆ రైతు దిగులుతో వెంటనే మరణించాడు.

మహిళాసం

భారత ప్రభుత్వము - రియాక్టర్ రీసెర్చ్ సెంటర్

కల్పాక్కం పోస్టు, చెంగల్‌పట్ జిల్లా, తమిళనాడు.

ప్రకటన నెం. 2/73

రియాక్టర్ రీసెర్చ్ సెంటర్‌లో ఈ క్రింది ఉద్యోగాలకు సెప్టెంబర్ 19,1973 లోగా దరఖాస్తులు కోరబడుతున్నవి.

రెగ్యులర్ ఎస్టాబ్లిష్‌మెంట్

1. సైంటిఫిక్ ఆఫీసర్/ఎస్.డి 2 (మెకానికల్) : జీతం రూ. 700-50-1250. అర్హతలు, అనుభవం: ప్రసిద్ధి పొందిన సంస్థలో మెషీన్‌షాప్‌లో 6 సంవత్సరాల అనుభవం. దీనిలో 2 సంవత్సరాలు తప్పక బాధ్యతాయుత ఇన్‌ఛార్జిగా ఉండడంతోపాటు, గుర్తింపబడిన యూనివర్శిటీనుండి మెకానికల్ ఇంజనీరింగ్‌లో మొదటి తరగతి లేదా రెండవ తరగతి ఉత్తీర్ణత. ప్లానింగ్ మెషీన్ రిసెర్చ్-5, హారిజాంటల్ బోరింగ్ మెషీన్ ఎ.ఎస్.7, వర్మేస్ గ్రైండర్స్, వర్టికల్ టర్రెట్ లేథ్స్ మొదలగునవాని నిర్వహణకు సమానంగా ఉండే యంత్ర నిర్వహణలో పూర్తి విజ్ఞానం కలిగి ఉండాలి. అన్ని రకాల వెల్డింగ్, ఫాబ్రికేషన్ పద్ధతులు అభ్యర్థికి తెలిసుండాలి అనేక వర్క్‌షాప్ పరికరాల నిర్మాణంలో అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యం యివ్వబడుతుంది

ఉద్యోగ స్వభావం ఎన్నికైన అభ్యర్థి ప్రొసిషన్ ఎక్విప్‌మెంట్ తయారుచేసే ఒక సెంట్రల్ వర్క్‌షాప్‌కు ఇన్‌ఛార్జిగా ఉండాలి ఇతర సైంటిస్టులు, ఇంజనీర్లతో దగ్గర సంబంధాలతో అవసరమైన పనిచేయాలి వయస్సు 1-9-1973 కు 30 సంవత్సరాలకు మించి ఉండరాదు

2. సైంటిఫిక్ ఆఫీసర్/ఎస్.డి 2 (మెకానికల్) : జీతం రూ 400-40-800 50-950 అర్హతలు, అనుభవం గుర్తింపబడిన యూనివర్శిటీనుండి మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ డిజైన్ ప్లానింగ్ లేకపోతే స్ట్రక్చర్‌తో సంబంధమున్నప్రసిద్ధి పొందిన సంస్థలోకనీసం 2 సంవత్సరాల అనుభవం ప్రొజెక్టు ప్లానింగ్ వెండర్ ఎవాల్యుయేషన్ లలోజ్ఞానం కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది ప్రత్యేకీకరణ ప్రెజర్ వెస్సల్స్, మెషీన్ కంపోనెంట్స్, హెవీ ఫాబ్రికేషన్స్ స్ట్రక్చరల్ స్టీల్స్ తయారీ విధానం పద్ధతులు తెలిసి ఉండడం కోరబడుతున్నది ఒక పెద్ద ఫాబ్రికేషన్ షాప్‌లో అనుభవం కోరబడుతున్నది వెల్డింగ్ పద్ధతులు, ఎస్ ఎమ్ ఇ ఎస్ టి ఎమ్ ఆర్ ఎస్ ఎస్, ఐ ఎస్ ఐ ప్రమాణాలలో జ్ఞానం కలిగిన వారికి అవి అదనపు అర్హతలుగా పరిగణింపబడతాయి లేదా డిజైన్‌లో అభిరుచి హెచ్‌ద్వారా ప్రెసిషన్ మెషీనింగ్‌లో వర్క్‌షాప్‌లో అనుభవం లేదా అగ్రిగ్ అర్క్ కన్‌స్యూమబుల్ ఎలక్ట్రోడ్ వెల్డింగ్ లాంటి ఎద్దతులలో లాయిడ్స్ ఎ ఎస్ ఎమ్ ఇ లేదా సమానమైనవి కాని వెల్డింగ్ చేయడం లేదా టంగ్‌స్టెన్ ఆర్క్ ఇనర్ట్‌గాస్ వెల్డింగ్ లేదా హైప్రెషర్ పైపింగ్-వెల్డింగ్ ఆన్ పైప్స్ పైపులను బెండ్ చేయుట ఇనస్పెక్షన్ క్వాలిటీ కంట్రోల్ లేదా కాస్టింగ్, ఎస్టిమేటింగ్, బడ్జెటింగ్‌లో జ్ఞానం, లేదా షెడ్యూలింగ్, పెర్ట్ (పి ఇ ఆర్ టి) లేదా ప్రాసెస్ ఎక్విప్‌మెంట్, పైపింగ్, డ్రాయింగ్ ఆఫీస్ ప్రాక్టిస్‌లో జ్ఞానం వయస్సు 1-9-1973 కు 35 సంవత్సరాలు మించి ఉండరాదు

3. ఫోర్‌మెన్ (మెషీన్‌షాప్) జీతం రూ. 325-20-425 25-575 అర్హతలు అనుభవం: ఒక పెద్ద వర్క్‌షాప్‌లో అనేక యంత్రాలతో 3 సంవత్సరాల అనుభవంతో గుర్తింపబడిన ఇన్‌స్టిట్యూట్‌నుండి మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా లేదా 16 సంవత్సరాల అనుభవంతో, అందులో 10 సంవత్సరాలు సూపర్‌వైజరీ కెపాసిటీలో, ఐ టి ఐ లేదా దానితో సమానమైన గ్రేడ్ సర్టిఫికెట్. ఒక పెద్ద ఫాబ్రికేషన్ షాపులో ఉండే అన్నిరకాల ఇన్‌స్టలేషన్, అపరేషన్, మెయింటినెన్స్‌లో అభ్యర్థులకు అనుభవం ఉండాలి అన్ని రకాలు వెల్డింగ్ పద్ధతులు, ఫాబ్రికేషన్ పద్ధతులు, ఇనస్పెక్షన్ పద్ధతులు అభ్యర్థులకు బాగా తెలిసుండాలి ఉద్యోగ స్వభావం మెషీన్ టూల్స్, లోయర్స్, కంప్రెసర్స్ ఇతరముల ఇన్‌స్టాలేషన్, మెయింటినెన్స్, ఫాబ్రికేషన్ షాప్‌లో ఎనిచేసే గ్రేడ్స్‌మెన్‌ను సూపర్‌వైజ్ చేయుట వర్క్‌షాపులో సాధారణంగా ఉపయోగించబడే అన్ని పరికరాల ఉపయోగం అభ్యర్థులకు బాగా తెలిసుండాలి వయస్సు 1-9-1973 నాటికి [illegible] కంటే ఎక్కువ కాకుండా ఉండి వుండరాదు

5. అసిస్టెంట్ ఫోర్‌మెన్ (ఎలక్ట్రికల్) జీతం: రూ 250-15-475. అర్హతలు, అనుభవం ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా (ఎదవ తరగతి రకుబారా మూడు సంవత్సరాలు) అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత యివ్వబడుతుంది ఉద్యోగ స్వభావం డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్, ఇన్-డోర్ హెచ్‌టి అండ్ ఎల్‌టి పానెల్స్ ఇన్‌స్టాలేషన్ వైరింగ్ ఆఫ్ ఇన్‌స్ట్రుమెంట్ కంట్రోల్ అండ్ పవర్ పానెల్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ లాబొరేటరీ ఎలక్ట్రికల్ ఇన్‌స్టాలేషన్ నిర్వహణ వయస్సు 1-9-1978 నాటికి 35 సంవత్సరాలు మించి ఉండరాదు

6. గ్రేడ్స్‌మన్ డి (ఫాబ్రికేషన్ ఫిట్టర్-కమ్-మార్కర్) జీతం: రు 170-10-290 అర్హతలు అనుభవం 12 సంవత్సరాల అనుభవం, 8 వ తరగతి ఉత్తీర్ణత. ఎదో తరగతి తప్పడం లేదా 8 సంవత్సరాల అనుభవం, పదవ తరగతి ఉత్తీర్ణత లేదా ఆ రంగంలో 6 సంవత్సరాల అనుభవంతో ఐటిఐ లేదా దానితో సమానమైనదానిలో గ్రేడ్ సర్టిఫికెట్ ప్రెషర్ వెస్సల్స్ హీట్ ఎక్స్ఛేంజెస్, కండెన్‌సర్స్ ఇతరముల ఫాబ్రికేషన్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత యివ్వబడుతుంది వయస్సు 1-9-1973 నాటికి 30 సంవత్సరాలు మించి ఉండరాదు

7. గ్రేడ్స్‌మెన్ డి (మెషీన్ షాప్) : జీతం రూ 170-10-290 అర్హతలు, అనుభవం పైన ఉన్న ఎస్ ఐ 6 వ పోస్టుకు పేర్కొనబడిన అర్హతలు ప్రొడక్షన్ షాప్ లేదా ఫాబ్రికేషన్ షాప్, ప్లానింగ్ మెషీన్/హారిజాంటల్ బోరింగ్ మెషీన్/మిల్లింగ్ మెషీన్/టూల్ అండ్ కట్టర్ గ్రైండర్/సిలిండ్రికల్ గ్రైండర్, హెచ్ ఎమ్ టి లేదా ఎల్-45 నిర్వహణలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది వయస్సు 1-9-1973 నాటికి 30 సంవత్సరాలు మించి ఉండరాదు

8. గ్రేడ్స్‌మెన్ డి (మిల్‌రైట్ ఫిట్టర్) జీతం రూ 170 10 290 అర్హతలు, అనుభవం: ఆ రంగంలో 8 సంవత్సరాలు అనుభవం, పదవ తరగతి ఉత్తీర్ణత లేదా 6 సంవత్సరాల అనుభవంతో ఐటిఐ లేదా దానితో సమానమైన దానిలో గ్రేడ్స్ సర్టిఫికేట్, స్ట్రక్చరల్ వర్క్, స్టోరేజ్ టాంక్స్ ఇతరములు, అసెంబ్లీ, ఫాబ్రికేషన్‌లో, ప్రెషర్ వెస్సల్స్, హీట్ ఎక్స్ఛేంజర్ లాంటి భారి పరికరాల ఇన్‌స్టాలేషన్, ఎలైన్‌మెంటులో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. వయస్సు 1-9-1978 నాటికి 35 సంవత్సరాలు మించి వుండరాదు.

9. గ్రేడ్స్‌మన్ 'డి' (ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్): జీతం: రూ. 170-10-290. అర్హతలు, అనుభవం: 6 సంవత్సరాల అనుభవంతో వైన్స్, లెక్కలలో 50% పైగా మార్కులతో పదవ తరగతి ఉత్తీర్ణత. లేదా 6 సంవత్సరాలు అనుభవంతో ఐ. టి. ఐ లేదా దానితో సమానమైన దానిలో గ్రేడ్‌సర్టిఫికెట్, లేదా 3సంవత్సరాలు అనుభవంతో గ్రేడ్ సర్టిఫికెట్ (పదవతరగతి ఉత్తీర్ణత పొందిన తరువాత 2 సంవత్సరాలు ప్రాథమిక అర్హతగా) ఉద్యోగ స్వభావం: అనేక రకాల ప్రాసెస్ పరికరాలు, ప్రెషర్ స్విచెస్, ప్రెషర్ రెగ్యులేటర్స్ టెంపరేచర్. ఫ్లోరికార్డర్స్, ఎలక్ట్రికల్ మెజరింగ్ ఇన్‌స్ట్రుమెంట్ కాలిబ్రేషన్, టెస్టింగ్, ఇన్‌స్ట్రుమెంట్ లాబరేటరీలో ఉపయోగించే అన్ని పరికరాల ఉపయోగం అభ్యర్థులకు తెలిసుండాలి. వయస్సు: 1-9-1973 నాటికి 35 సంవత్సరాలు మించి ఉండరాదు.

10. గ్రేడ్స్‌మెన్ 'డి' (పైప్ ఫిట్టర్). జీతం: రూ. 170-10-290. అర్హతలు, అనుభవం: పైని ఎస్ ఐ 6 కు ఉన్న అర్హతలే. పెద్ద పవర్ ప్లాంట్స్, హెవీ కెమికల్ అండ్ ప్రాసెస్ ప్లాంట్స్‌లో పైప్‌లైన్ ఏర్పాటులో తప్పక అనుభవం కలిగిఉండాలి. వెల్డింగ్ ఎలైన్‌మెంట్, సపోర్టుల ఏర్పాటు, పైప్ బెండ్ కట్టింగ్, పైప్ స్పెషల్ ఫాబ్రికేషన్‌లో తప్పక పూర్తి విజ్ఞానం కలిగిఉండాలి. అనేక ఇతర ఉద్యోగాలలో ఉండే పైప్ ఫిట్టింగ్‌లుకూడా తెలిసుండాలి. వయస్సు: 1-9-1973 కు 35 సంవత్సరాలు మించి ఉండరాదు.

11. గ్రేడ్స్‌మన్ 'డి' (మెషీన్‌షాప్): జీతం: రూ. 130-5-175. అర్హతలు, అనుభవం: 6 సంవత్సరాల అనుభవంతో 8 వ తరగతి ఉత్తీర్ణత - పదవ తరగతి తప్పడం, లేదా 2 సంవత్సరాల అనుభవంతో పదవతరగతి ఉత్తీర్ణత, లేదా ఐటిఐ లేదా దానితో సమానమైన గ్రేడ్ సర్టిఫికేట్. ప్రొడక్షన్‌షాప్, ఫాబ్రికేషన్ షాప్, వెర్టికల్ టర్రెట్ లేత్స్/మేత్స్ హెచ్‌ఎమ్‌టి హెచ్-28/హెచ్ 22/ఎల్‌బి-20 ఎల్‌బి-25/షీపర్/ఆర్‌ఎమ్ 32/35 లాంటి డ్రిల్లింగ్ మెషీన్ ఆపరేషన్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం యివ్వబడుతుంది. వయస్సు: 1-9-1973 నాటికి 30 సంవత్సరాలు మించి ఉండరాదు.

12. గ్రేడ్స్‌మన్ 'డి' (ప్లేట్ షాప్) : జీతం: రూ. 130-5-175. అర్హతలు, అనుభవం: పైన ఉన్న ఎస్. ఐ. 11 కు ఉన్న అర్హతలే. ప్లేట్‌షాప్ కంప్రెసింగ్ ప్లేయింగ్ మెషీన్, ప్లేట్ బెండింగ్ మెషీన్, షియరింగ్ మెషీన్‌లో అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. వయస్సు: 1-9-1978 నాటికి 30 సంవత్సరాలు మించి వుండరాదు.

13. గ్రేడ్స్‌మన్ 'డి' (పైప్ ఫిట్టర్): జీతం రూ. 130-5-175. అర్హతలు, అనుభవం: పైన పేర్కొన్న ఎస్. ఐ. 11 కు ఉన్న అర్హతలే. ప్రెషర్ లెస్సర్స్, హీట్ ఎక్స్ఛేంజెస్, పైపింగ్ పద్ధతుల ఫాబ్రికేషన్, ఎరెక్షన్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. పైప్, ప్లేట్ ఫాబ్రికేషన్ వర్క్స్‌లో ఉపయోగించి పరికరాలు, మార్కింగ్ పద్ధతులు అభ్యర్థులకు తెలిసుండాలి. వయస్సు: 1-9-1973 నాటికి 30 సంవత్సరాలు మించి ఉండరాదు.

14. గ్రేడ్స్‌మన్ 'డి' (మిల్‌రైట్) జీతం: రూ. 130-5-175 అర్హతలు అనుభవం: పైన ఉన్న ఎస్. ఐ. 11 పోస్టుకు ఉన్న అర్హతలే ప్రెషర్ వెస్సల్స్ ఇతరముల లాంటి హెవీ ఎక్విప్‌మెంట్ ఫాబ్రికేషన్, వర్క్‌షాప్‌లో హెవీ ఎక్విప్‌మెంట్, మెషినరీ అసెంబ్లీ, ఇన్‌స్టాలేషన్ ఎలైన్‌మెంట్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

15. గ్రేడ్స్‌మన్ 'డి' (బెంచ్‌ఫిట్టర్) జీతం: రూ. 130-5-175. అర్హతలు, అనుభవం: పైన ఉన్న ఎస్. ఐ. 11 పోస్టుకు ఉన్న అర్హతలే. వర్క్‌షాపు అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. వయస్సు: 1-9-73 నాటికి 30 సంవత్సరాలు మించి ఉండరాదు

16 గ్రేడ్స్‌మన్ బి (కంప్రెసర్ మెకానిక్) జీతం రు 130-5-175 అర్హతలు, అనుభవం పై తెలిపిన పోస్టు యస్ ఐ నెం 11 లాగ 400 సిఎఫ్‌ఎమ్ దానికి పైగా కెపాసిటీ పెద్ద సైజు రెఫ్రిజిరేటింగ్ రోటరీ కంప్రెషర్లు నిర్వహణ అపరేషన్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది వయస్సు 1-9-1973 నాటికి 30 సంవత్సరాలు మించి ఉండరాదు

17 గ్రేడ్స్‌మన్ 'బి' (షీట్ మెటల్ వర్కర్): జీతం: రూ 130-5-175 అర్హతలు, అనుభవం: ఆ రంగంలో 6 సంవత్సరాల అనుభవంతో 8 వ తరగతి ఉత్తీర్ణత—ఎదవ తరగతి తప్పుట లేదా 3 సంవత్సరాల అనుభవంతో గ్రేడ్ సర్టిఫికెట్ (8 వ తరగతి తర్వాత 1 సంవత్సరం) లేదా 2 సంవత్సరాల అనుభవంతో పదవ తరగతి ఉత్తీర్ణత ఫాబ్రికేషన్ షాప్‌లో పనిచేస్తున్న అభ్యర్థులకు ప్రాధాన్యం యివ్వబడుతుంది, వయస్సు 1-9-1973 నాటికి 30 సంవత్సరాలు మించి ఉండరాదు

18 గ్రేడ్స్‌మెన్ బి సౌండ్ బ్లాస్టింగ్: వేతనము రు 140-5 17) విద్యార్హతలు, అనుభవం 8వ తరగతి పాస్ అయినవారు, ఎస్ ఎస్ సి తప్పినవారు, మరియు 6 సంవత్సరాలు ఆ రంగంలో అనుభవం లేక ఎస్ ఎస్ సి పాస్ అయి 3 సంవత్సరాలు ఆ రంగంలో అనుభవం మెటల్ సర్‌ఫేస్ క్లీనింగ్ పొసెస్‌లో పూర్తిగా తెలిసివుండి తీరాలి వృత్తికి అవసరమైన రక్షణ జాగ్రత్తలు తీసుకొనుట తెలిసివుండాలి వివిధ రకాల సౌండ్ బ్లాస్టింగ్ యంత్రాలను ఉపయోగించుటలో అనుభవమున్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును

వయస్సు 1-9-1978 నాటికి 30 సంవత్సరాలు మించి వుండరాదు

19 గ్రేడ్స్‌మెన్ బి (ఎలక్ట్రికల్) వేతనము 130-5-175 విద్యార్హతలు, అనుభవం, ఏ రాష్ట్ర ప్రభుత్వం చేతనైనా జారీచేయబడిన వైర్‌మెన్స్ కాంపిటెన్సీ సర్టిఫికెట్, కలిగియుండి, ఇండస్ట్రియల్ వైరింగ్ మరియు సబ్ స్టేషన్ ఎరక్షన్‌లో 3 సంవత్సరాల అనుభవం కలిగి వుండటం, లేక ఎస్ ఎస్ ఎ ప్లాస్పై, ఏ రాష్ట్ర ప్రభుత్వమైన జారీ చేసిన వైర్‌మెన్స్ కాంపిటెన్సీ సర్టిఫికెట్‌తో ఇండస్ట్రియల్ వైరింగ్ మరియు సబ్ స్టేషన్ ఎరక్షన్‌లో 1 సంవత్సరం అనుభవం, లేక పట్టు షావుల్లోను, భవనాలల్లోను ఎలక్ట్రికల్ ఇన్స్టలేషన్సు నిర్వహణలో అనుభవం కల్గివుండాలి వయస్సు 1-9-1973 నాటికి 30 సంవత్సరాలు మించి ఉండరాదు

20 గ్రేడ్స్‌మెన్ బి (కార్పెంటర్) వేతనము రు 130-5-175

విద్యార్హతలు, అనుభవం 8వ తరగతి ఉత్తీర్ణత, ఎస్ ఎస్ సి తప్పినవారు మరియు 6 సంవత్సరాల అనుభవం లేక 8వ తరగతి ఉత్తీర్ణత, ఎస్ ఎస్ సి పరకు గ్రేడ్ సర్టిఫికెట్ (1 సంవత్సరం) జాయినరీ మరియు వుడ్ వర్కింగ్‌లో నిపుణతతో కూడిన 3 సంవత్సరాల అనుభవం వివిధ రకాల వుడెన్ జాయింట్స్ తయారు చేయడంలో, క్రాటింగ్ మరియు మిషన్ కాంపొనెంట్సు నిర్మాణంలో వుడ్ ప్యాకింగ్‌లో పూర్తి పరిజ్ఞానం

వయస్సు 1-9-1973 నాటికి 30 సంవత్సరాలకు మించి వుండరాదు

21 గ్రేడ్స్‌మన్ బి (ఫ్యాబ్రికేషన్ ఫిట్టర్-కం-మార్కర్) వేతనము రు 130-5-175

విద్యార్హతలు, అనుభవం: 8వ తరగతి ఉత్తీర్ణత, ఎస్ ఎస్. సి ఇంగ్లీషు, గణితములో తప్పినవారు మరియు ఆ గ్రేడ్‌లో 6 సంవత్సరాల అనుభవం లేక 8 వ తరగతి ఉత్తీర్ణత, ఎస్ ఎస్ సి. తప్పినవారు, గ్రేడ్ సర్టిఫికేట్ (1 సంవత్సరం) మరియు ఆ రంగంలో మూడు సంవత్సరాలు అనుభవం లేక ఐ. టి ఐ లేక అందుకు సమానమైన సర్టిఫికేటు, ఫాబ్రికేషన్ ఆఫ్ ప్రెషర్ వెసల్సు హీట్ ఎక్స్ఛేంజి తదితర్లో అనుభవమున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

వయస్సు: 1-9 1978 నాటికి 30 సంవత్సరాల మించి వుండరాదు

22 గ్రేడ్‌మన్ బి పైంటర్)వేతనము రు 130-5-175 విద్యార్హతలు, అనుభవం 8 వతరగతి ఉత్తీర్ణత నుండి ఎస్ ఎస్ తప్పిన రంగంలో 6 సంవత్సరాల అనుభవం లేక 8 వ తరగతి ఉత్తీర్ణత ఎస్ ఎస్ సి తప్పి గ్రేడ్ సర్టిఫికేట్ (1సంవత్సరం)కలిగివుండి, రంగంలో 3 సంవత్సరాల అనుభవం స్ప్రేపెయింటింగ్, బ్రష్ పెయింటింగ్, లెటర్ రైటింగ్ తెలిసి వుండాలి

వయస్సు: 1-9-1978నాటికి 30 సంవత్సరాలు మించి వుండరు

23 గ్రేడ్స్‌మెన్ 'బి' (కెమికల్ లాబోరేటరీ) వేతనము రు 130-5 175

విద్యార్హతలు, అనుభవం ఇంగ్లీషు, సైన్సు సబ్జక్టులతోఎస్ ఎస్ సి తప్పుట, లేక ఉత్తీర్ణత మరియు 3 సంవత్సరాల అనుభవం లేక సైన్సు సబ్జక్టులతో 2 వ తరగతి వి యు సి ఒక రసాయనిక ప్రయోగశాలలో సాధారణ రిజెంట్ అండ్ ఎక్విప్‌మెంట్ ఉపయోగం అభ్యర్థులకు తెలుసుండాలి గ్లాసు పరికరాలు, సున్నిత పరికరాలు ఉపయోగించడం తెలిసుండాలి చిన్న ప్రయోగశాల యూనిట్ల ఏర్పాటుల అనుభవం తెలుసుండాలి వయస్సు 1-9-73 నాటికి 30 సంవత్సరాలు మించి ఉండరాదు

24 గ్రేడ్స్‌మన్ 'బి' (వెల్డర్-కమ్-గ్రేజర్) జీతం 130-5-175 అర్హతలుఅనుభవం ఆ రంగంలో 6 సంవత్సరాల అనుభవంతో 8 వ తరగతి ఉత్తీర్ణత. ఎదవతరగతి తప్పడం లేదా 5 సంవత్సరాల అనుభవంతో ఇంగ్లీష్ లెక్కలతో పదవ తరగతి తప్పడం లేదా 3 సంవత్సరాల అనుభవంతో గ్రేడ్ సర్టిఫికేట్‌తో (ఒక సంవత్సరం) 8 వ తరగతి ఉత్తీర్ణత - పదవతరగతి తప్పుట అల్యూమినియం, స్టెయిన్‌లిస్ స్టీల్‌లో ఆర్గాయ్‌స్టీల్స్ టంగ్‌స్టన్ ఇనర్ట్ గ్యాస్ వెల్డింగ్ నుండి ఎ ఎస్ ఎమ్ ఇ రకోడ్స్, రేడియోగ్రాఫిక్ స్టాండర్డ్ వరకు అనుభవంఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది వెల్డింగ్ యంత్రాలలో మోటారు జనరేటర్‌టైప్, సెమీ-ఆటోమేటిక్ టైప్, గ్యాస్ వెల్డింగ్, గ్యాస్ కట్టింగ్ పద్ధతులు అభ్యర్థులకు పూర్తిగా తెలుసుండాలి. వయస్సు 1-9-73 నాటికి 30 సంవత్సరాలు మించి ఉండరాదు.

25. గ్రేడ్‌మన్ 'బి' (లూప్ అపరేషన్), జీతం: రు. 130-5-175, అర్హతలు, అనుభవం:8సంవత్సరాల అనుభవంతో 8వ తరగతి ఉత్తీర్ణత—పదవ తరగతి తప్పుట, లేదా 3 సంవత్సరాల అనుభవంతో, ఇంగ్లీష్, ఇతర సాంకేతిక సబ్జెక్టులతో పదవ తరగతి తప్పుట, లేదా సైన్స్/సాంకేతిక సబ్జెక్టులలో 50% పైనే మార్కులతో పదవ తరగతి ఉత్తీర్ణత. ఏ ఇంజనీరింగ్ లాబరేటరీలోనైనా అనేక ప్రయోగ సౌకర్యాలు నిర్వహణలో అభ్యర్థులకు బాగా తెలుసున్నట్లయితే, అట్టి వారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. అభ్యర్థులు (1) అనేక పరికరాలు, రికార్డర్ల నుండి సమాచారం తీసుకోగలిగి ఉండాలి. (2) చిన్న చిన్న అసెంబ్లీలో చేయగలిగి ఉండటం, మెకానికల్ ఎక్విప్‌మెంట్ లను తొలగించడం చేయగలిగి ఉండాలి. వయస్సు: 1-9-1978 నాటికి 30 సంవత్సరాల మించి ఉండరాదు.

వర్క్‌ఛార్జిడ్ ఎస్టాబ్లిష్‌మెంట్

26. ఫోర్‌మెన్ (ఎలక్ట్రికల్) జీతం: రు. 325-20-425-25-575. అర్హతలు, అనుభవం: గుర్తింపబడిన ఇన్‌స్టిట్యూట్‌నుండి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా. సబ్-స్టేషన్ ఎరెక్షన్, పవర్ అండ్ క్రిటింగ్, ఇండస్ట్రియల్ బిల్డింగ్స్‌కు వైరింగ్, లాంటి ఎలక్ట్రికల్ కాంట్రాక్టు పనులు చేయడంలో 3 సంవత్సరాల అనుభవం. ఎలక్ట్రికల్ లే - అవుట్స్, ఎస్టిమేట్, వెండర్ స్పెసిఫికేషన్ ఏర్పాటులో జ్ఞానం. కోరబడినది. వయస్సు: 1-9-1978 నాటికి 35 సంవత్సరాలు మించి ఉండరాదు.

27. గ్రేడ్స్‌మన్ 'బి' (ఎలక్ట్రికల్): వేతనం: రు. 130-5-175. విద్యార్హతలు మరియు అనుభవం: పైన తెలియచేయబడిన యస్ఐ. నెంబరు 19 ఉద్యోగము హుదిరిగానే. వయస్సు: 1-9-1978 నాటికి 30 సంవత్సరాలు మించరూడదు.

28. గ్రేడ్స్‌మన్ 'బి' (వైర్‌మన్) వేతనం: రు. 130-5-275.

విద్యార్హతలు మరియు అనుభవం: రాష్ట్రప్రభుత్వంయిచ్చే వైర్‌మెన్స్ సర్టిఫికేటు కలిగివుండాలి. హెచ్.టి. ఓవర్‌హెడ్‌లైన్స్, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను నిర్మించడం, నిర్వహించడంలో 3 సంవత్సరాల అనుభవం కలిగివుండాలి. యల్. టి. డిస్ట్రిబ్యూషన్ స్విచ్‌బోర్డులు, వెల్డింగ్ ట్రాన్స్‌ఫార్మర్స్ మరియు మోటార్ జనరేటర్స్, స్టార్టర్స్‌లాంటి ఎక్విప్‌మెంట్లు నిర్వహణలో మంచి అనుభవం తప్పనిసరిగా కలిగివుండాలి. మెగ్గర్, ఎర్త్‌టెస్టర్ తదితర వస్తువులను నిర్వహించడంలో నైపుణ్యం కావాలి. ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంటు ఎర్తింగ్ అనుభవంలో మంచి అనుభవం వుండాలి. వయస్సు 1-9-1978 నాటికి 30 సంవత్సరాలు మించరూడదు.

గమనిక: (1) యస్.ఐ. నెంబర్లు 6 నుండి 10 కి గల ఉద్యోగాలకు ప్రత్యేక విద్యా అర్హతలు, ప్రత్యేక ఉన్నత అనుభవంగల అభ్యర్థులను ఉన్నత ఉద్యోగాలకు పరిశీలించవచ్చు. (2) యస్.ఐ. నెంబరు 11 నుండి 25, మరియు 27, మరియు 28 ఉద్యోగాలకు చెందిన అభ్యర్థులు, వారు తక్కువ విద్యార్హతలు కలిగివున్నట్లయితే అలాంటి వారిని క్రింది తరగతి ఉద్యోగాల్లో నియమించే విషయం పరిశీలించవచ్చు. (3) అవసరమైన ఐ.టి.ఐ. లేదా వానితో సమానమైన సర్టిఫికేటు విద్యా అర్హతలు, దానికి నిర్ణయించబడిన అప్రెంటిస్‌షిప్‌తో పూర్తి చేయబడివుండాలి.

ప్రస్తుతం యిచ్చే ప్రొబేషన్ అలవెన్సుతోసహా యీ క్రింది మొత్తం వేతనాలు ఉద్యోగంలో నియమించబడినవారు యివ్వబడతాయి

మూలవేతనము	మొత్తంవేతనం
రు	రు
700/-	1005/-
400/-	740/-
325/-	616/-
250/-	528/-
170/-	398/-
150/-	369/-
130/-	317/-
110/-	293/-

అభ్యర్థులు తమ పూర్వపు అనుభవం, వని ప్రభావాలను తెలిపే వివరాలు తమ దరఖాస్తు ఫారములతోపాటు ప్రత్యేక కాయితంలో సంతకంతో వుండటం.

ఎన్నిక చేయబడిన అభ్యర్థులు మొదట కల్పాకంలో నియమించబడతారు. కొలాను గుణ్యంగా భారతదేశంలోని ఏ ప్రాంతానికైనా బదిలీ చేయబడతారు. ఎన్నికైన అభ్యర్థులు మద్రాసు నగరానికి 85 కిలోమీటర్ల దూరంలో వున్న కల్పాకంవద్ద రియాక్టర్ రీసెర్చ్ సెంటర్‌లో ఫాస్ట్ బ్రీడర్ టెస్టు రియాక్టర్ నిర్మాణం సందర్భంగా పని చేయవలసి వుంటుంది. కల్పాకం సమీపంలో అటమిక్ ఎనర్జీ టౌన్‌షిప్ లోలో అభ్యం అలుసమేరకు వారికి గృహ సౌకర్యాలు ఏర్పాటు చేయబడతాయి. సక్రమమైన ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా అర్హత వసూలు చేయబడుతుంది.

యస్. ఓ. (యస్. డి. 2) యస్. ఓ. (యస్. సి. 2) ఉద్యోగాలకు బయటనుండి ఇంటర్వ్యూకు పిలువబడే అభ్యర్థులకు మాత్రమే రానుపోను సెకండ్ క్లాసు రైల్వేఛార్జి యివ్వబడుతుంది. ఇతర ఉద్యోగాలకు ఇంటర్వ్యూలకు పిలువబడే అభ్యర్థులకు ఎలాంటి రైల్వేఛార్జి యివ్వబడదు.

ప్రతి దరఖాస్తు ఫారముతో అన్ని ఉద్యోగాలకు అకౌంట్స్ ఆఫీసర్, రియాక్టర్ రీసెర్చ్ సెంటర్ కల్పాకంకు చెల్లింపబడే విధంగా 5 రూపాయల విలువగల నాన్‌రిఫండబుల్ క్రాస్‌చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు పంపించాలి. (షెడ్యూల్డు జాతులకు, షెడ్యూల్డుతెగల అభ్యర్థులకు రు. 1-25 పైసలు) (యస్.ఓ. (యస్.డి-2) యస్.ఓ. (యస్.సి-2) మరియు ఫోర్‌మన్) 2 రూపాయలు (యస్.సి. మరియు యస్.టి. అభ్యర్థులకు రు. 0-50 పైసలు) వికలాంగులైన డిఫెన్స్ సర్వీసు సిబ్బంది, యుద్ధంలో పనిపోయిన డిఫెన్స్ సర్వీసు సిబ్బందిమీద ఆధారపడే వారికి పోస్టల్ ఆర్డర్స్ పంపే విషయంలో మినహాయింపు యివ్వబడుతుంది. మాజీ సైనికులకు క్లాసు III ఉద్యోగాలకు మాత్రమే అంటే యస్. ఐ. నెంబరు 1, 2, 3, 4 మరియు 26 లు కాని మిగతా అన్ని ఉద్యోగాలకు మినహాయింపు యివ్వబడుతుంది.

వికలాంగులైన అర్హీ సిబ్బంది, ఎస్ సర్వీసుమెన్ యస్. సి మరియు యస్. టి. అభ్యర్థులకు సంబంధించిన రిజర్వేషన్లు ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా చేయబడతాయి.

దరఖాస్తులు సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్,రియాక్టర్ రీసెర్చ్ సెంటర్ కల్పాకం పోస్టు (603102) చెంగల్‌పట్‌జిల్లా తమిళనాడు నుండి పొందవచ్చు, స్వంత అడ్రసు వున్న కవరు (25 సి. యస్., x 10 సి. యస్.) 35 పైసలు స్టాంపులుఅంటించి అడ్వర్‌టైజ్‌మెంటు నెంబరుఉద్యోగం పేరు తెలియజేస్తూపంపాలి. దరఖాస్తు ఫారములకు పోస్టు ద్వారా చేసేవిజ్ఞప్తులు పైన తెలియచేయబడిన ఆఫీసరు 1973 సెప్టెంబర్ 15 వరకు తీసుకుంటారు. తరువాతవచ్చే విజ్ఞప్తులు పరిశీలించబడవు.

ప్రతి ఉద్యోగానికి విడి విడి దరఖాస్తులుపంపించాలి.పూర్తిచేసినదరఖాస్తుఫారములు త

"ప్రజలు ఆకులు, అలములు తింటున్నారు"

శాసనసభలో సభ్యుల విమర్శ

కలకత్తా, సెప్టెంబర్ 1

రాష్ట్రంలో అనేకచోట్ల ప్రజలు తిండి దొరకక ఆకులు, అలములు తింటున్నారని ఆకలితో ప్రాణాలు కోల్పోతున్నారని పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో అనేకమంది కాంగ్రెస్ సభ్యులు విమర్శించారు

కరువువల్ల వ్యవసాయ కార్మికులకు పనులు దొరకడం లేదని పెరుగుతున్న ధరలు వీరికి పుండుపై కారం జల్లినట్లుగా ఉందని అనేకమంది పట్టణ ప్రాంతాలకు వలస వస్తున్నారని వారన్నారు

నిధుల కొరత ఉందన్న ఉపాధి మంత్రి శ్రీ సంతోషరాయ్‌పట్ల అసంతృప్తి ప్రకటిస్తూ వెంటనే భారీ సత్తున ఉపాధి పథకాలు కల్పించాలని కోరారు ప్రభుత్వం తీసుకోలేదే పర్యవసానం ఒక ప్రకటన చేయాలని కోరగా అప్పటికప్పుడు హామీలు యివ్వలేరని వ్యవసాయ మంత్రి శ్రీ అబ్దుల్ పత్తార్ చెప్పారు

సభ్యులచే ప్రతిపాదించబడిన సమస్యం గురించి రేపటి మంత్రివర్గ సమావేశంలో చర్చించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు

ఇంటర్మీడియెట్‌లో ప్రతి సెక్షన్‌కు అదనంగా 10 సీట్లు

హైద్రాబాద్ సెప్టెంబరు 1

తెలంగాణాలో జూన్‌లో జరిగిన ఎడవ తరగతి సప్లిమెంటరీ ఎగ్జామ్‌లలో ఉత్తీర్ణులైన వారికి ఇంటర్మీడియెట్‌లో సీట్లు కల్పించడానికై, తెలంగాణాలోని డిగ్రీ జూనియర్ కళాశాలలో ప్రతి ఇంటర్మీడియెట్ సెక్షన్‌లో అదనంగా పది సీట్లను పెంచారు

వారు చేరడానికి గడువు తేదీ సెప్టెంబర్ 15 వరకు పొడిగించారు ప్రవేశం కోరేవారు ఆ యా కాలేజీల ప్రిన్సిపాళ్ళను కలుసుకోవలసిందని ఇంటర్మీడియెట్ బోర్డు ఒక ప్రకటనలో తెలియజేసింది

సింధు నది వరదనీరు మళ్ళింపు

న్యూ ఢిల్లీ, సెప్టెంబరు 1

ఎడమకాల్వకు 2వ అడుగుల వెడల్పులో పడ్డ గండిలోకి ప్రవహిస్తున్న సింధునది జలాలను ఒక కాల్వలోకి మళ్ళించారు

అనేకమంది పౌరులు, కార్మికులు, సైనికులు వరదల వల్ల నుండి రక్షణ ఏర్పాట్లు చేస్తున్నారు

ఈ లోపుగా కాన్‌మెంట్ ప్రాంతంలో భారీవర్షాలు కురుస్తుండడంవల్ల నదులు తిరిగి పొంగడం ప్రారంభించాయని రేడియో పాకిస్తాన్ తెలిపింది

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రు. 10 వేల కోట్లు : 39 మంది పార్లమెంటు సభ్యులడిమాండ్

న్యూఢిల్లీ సెప్టెంబరు 1

ప్రాంతీయ అసమానతలు తొలగించడానికి వీలుగా ఐదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో వెనుకబడిన ప్రాంతాం అభివృద్ధికి 10 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని వెనుకబడ్డ ప్రాంతాలకు ప్రాతినిధ్యంవహించే 39 మంది పార్లమెంటు సభ్యులు విన్నవించారు

పై 39మందిపార్లమెంటుసభ్యులు ప్రధానికి విజ్ఞప్తిచేస్తూ ఈ అసమానతలు తొలగించబడితేతప్ప మనం చెప్పే సోషలిజం, సమసమాజం స్థాపన ప్రచారం కాగితం మీదనే వుంటుందని స్పష్టంచేశారు

సామ్రాజ్యవాదానికి సమ్మెట పెట్టుం ఒప్పందంపై మీనన్

తిరువనంతపురం, సెప్టెంబర్ 31

భారత పాకిస్తాన్ ఒప్పందం సామ్రాజ్యవాదానికి సమ్మెట పెట్టుఅని కేరళ ముఖ్యమంత్రిశ్రీఅచ్యుతమీనన్ నిన్నఇక్కడ వ్యాఖ్యానించారు

భారత - పాకిస్తాన్ బంగ్లాదేశ్‌లు తమ స్నేహసంబంధాలను బలోపేతం చేసుకొంటే భారత్ ఉపఖండంలో సామ్రాజ్యవాద అవశేషాలను రూపు మాపవచ్చునని అన్నారు

ఆర్థికపరిణామాలు లాభదాయకంగా వుంటాయి రక్షణవ్యయం తగ్గుతుంది చవాన్ యిటీవల ప్రకటించిన అన్ని పర్యవలకంటే ఈ ఒప్పందంవల్ల ద్రవ్యోల్బణం తగ్గవచ్చు అని అన్నారు

కేరళలో రైల్వే సిబ్బంది సమ్మె విరమణ

రైల్వేబోర్డు హామీ ఫలితంగా

కొజికోడ్ ఆగస్టు 31

నాల్గు రోజుల నుండి ఆందోళన జరుపుతున్న కేరళ సెక్షన్‌లోని ఉల్వకోట్ డివిజన్‌కు చెందిన రైల్వే సిబ్బంది నేడు ఆందోళన విరమించారు

నిన్న సాయంత్రం సమావేశమైన సమితి చేస్తున్న సిబ్బంది కార్యావరణ సమ్మె రైల్వేబోర్డు ప్రావిడెంటు ఫండు నుంచి రు 300 లు అడ్వాన్సుగాయిచ్చుటకుయిచ్చిన హామీ దృష్ట్యా ఆందోళన విరమించాలని నిర్ణయించింది

ఆగస్టు 2 వ తేదీన కొచ్చిన్, ఎర్నాకుళంలో ప్రారంభమైన సిబ్బంది ఆందోళన కేరళలోని మొత్తం బ్రాడ్‌గేజ్ సెక్షన్‌కు వ్యాపించింది

కరువు సహాయక నిధిగా ప్రావిడెంటు ఫండు నుండి రు 500 లు అడ్వాన్సుగా యివ్వాలని, వారానికి 5 కిలోలు బియ్యం అదనంగా రేషన్ యివ్వాలని రైల్వే కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

వచ్చే రెండు రోజుల్లో రైళ్ళ రాకపోకలు మామూలుగా నడవవచ్చునని రైల్వే అధికారులు తెలిపారు.

ఆహారధాన్యాలు, నిత్యజీవితావసర వస్తువులు రవాణా జరిగే గూడ్సుబండ్ల రాకపోకలకు ప్రాధాన్యత యివ్వబడుతుంది.

క్రీడాభివృద్ధికి విరాళాలు

శ్రీ బి ఎన్ రెడ్డి విజ్ఞప్తి

విజయవాడ సెప్టెంబరు 1

క్రీడారంగం అభివృద్ధికి విరివిగా విరాళాలు యివ్వవలసినదిగా రాష్ట్ర క్రీడా మండలి అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ బి యన్ రెడ్డి నిన్న యిక్కడ విజ్ఞప్తిచేశారు

విజయవాడ స్థాయిక్రీడల ముగింపు సందర్భంగా సి వి ఆర్ జి యం హైస్కూళ్ళలో ఏర్పాటైన సభలో ఆయన ప్రసంగించారు

రాష్ట్ర క్రీడామండలి ఆటల అభివృద్ధికై ఒక పథకాన్ని రూపొందించిందని ఈ పథకం ప్రకారం ఒక్కొక్కజిల్లాలో నిధులను సేకరించగలమన్నారు జిల్లాలో సేకరించిన నిధులలో 60 శాతం నిధులు ఆ జిల్లాకు కేటాయించగలమన్నారు గుంటూరు జిల్లా ఒక్కవారంలో లక్ష రూపాయలు సేకరించిందని ఆయన వెల్లడించారు

ప్రధాన అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్ పి శ్రీ హెచ్ ని దొర ప్రసంగిస్తూ జిల్లాలో ఆటల అభివృద్ధికి తనకు వీలైనంత మేరకు కృషి చేయగలనన్నారు

స్పెషల్ ఆఫీసర్ శ్రీ జి పి రావుఆటలను నిర్వహించిన ఉపాధ్యాయులను అభినందించారు

శ్రీమతి మీనాక్షి దొర ఆటలలో ఎక్కువ లైనవారికి బహుమతి ప్రదానం చేశారు తొలుత శ్రీ కె నాగేశ్వరరావు స్వాగతం పలికారు (వి వి)

కొత్తరకం ఆందోళన

న్యూఢిల్లీ సెప్టెంబర్ 1

ఆహార కార్పొరేషన్ ఉద్యోగులు తమ కోర్కెల సాధనకు కొత్తరకం ఆందోళన ప్రారంభించారు అది మేనేజిమెంట్‌ను సాంఘిక బహిష్కరణ చేయడం

అంటే సిబ్బంది సభ్యులు అధికారులతో ఆఫీసు పనుల గురించిగూడా చర్చించరు కనీసం మాట్లాడరు

ఎవరైనా ఆఫీసరు తనతో మాట్లాడవలసిందిగా ఉద్యోగి పైలుపై వ్రాసివంపితే "ఊహు! నేనేమీ చర్చించలేను. మీరేమన్నా చెప్పాలిపుంది ఉంటే పైఆఫీసర్ రాయండి" అని ఉద్యోగి సమాధానమిస్తారు.

ఆహార కార్పొరేషన్ డిపోలు, కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులలో ఈ ఆందోళన సాగుతుంది. కొత్త అధ్యక్షుడు వచ్చినప్పటి నుండీ ఉద్యోగుల పరిస్థితి మరింత దిగజారిందని యూనియన్ సభ్యులన్నారు.

అలీన ఉద్యమంపై దెబ్బతీసేందుకు చైనా యత్నాలు

మాస్కో సెప్టెంబరు 1

అలీన దేశాల "ఉద్యమంలో సామ్రాజ్యవాద వ్యతిరేక ధోరణిని బలహీనపరిచి, సోషలిస్టు దేశాలకు వ్యతిరేకంగా అలీన దేశాలను తిప్పేందుకు చైనా నాయకత్వం అన్ని రకాల యత్నాలు చేస్తుంది"అని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా విమర్శించింది.

సామ్రాజ్యవాదులు, అలీనదేశాల ఉద్యమంలో వారికి సంబంధించిన అభివృద్ధి నిరోధక గ్రూపులతో మిలాఖాయి చైనా నాయకులు ఈ యత్నాలు సాగిస్తున్నారని ప్రావ్దా వ్యాసకర్త బురెంట్స్ రాశారు సయోధ్యకు వ్యతిరేకంగా మావోయిస్టు నాయకత్వం సాగించిన విచ్ఛిన్నకర చర్యలకు వర్తమాన దేశాలలో జరుగుతున్నంత పలితం కనిపించలేదన్నారు

అంతర్జాతీయ పరిణామాలపై అంచనా వేసేందుకు తరుణ దేశాల నాయకులు ప్రజలకుగల సామర్థ్యాన్ని మావోయిస్టులు తక్కువ అంచనా వేస్తున్నారని రాశారు

సమిష్టి భద్రత

ఆసియా సమిష్టి భద్రతా వ్యవస్థ భావనకు 1954 లో భారత చైనా ఒప్పందంలోని పంచశీల సూత్రాల పునాదిగురించి మాస్కో న్యూస్" వారపత్రికలో ప్రముఖ వ్యాఖ్యాత కుద్రయ వత్సేవ్ వ్రాశారు

అనాడు పంచశీల సత్రాలు రూపొందించడంలో ఎంతో చురుగ్గా పాల్గొన్న చైనా ఈనాడు సమిష్టిభద్రతా వ్యవస్థను వ్యతిరేకిస్తోంది. తమను "నిరోధించడానికి" "చుట్టుముట్టడానికి" ఈ పథకం పేరరని చెప్పడం దోష్యం అని కుద్రయవత్సేవ్ వ్రాశారు. సమిష్టి భద్రతా వ్యవస్థలో అన్ని ఆసియా దేశాలు ఎట్టి మినహాయింపులూ లేకుండా సమానత్వం ప్రాతిపదికపై ఉండాలని తెలిపారు.

ఇరాన్‌కు మరో 80 అమెరికా విమానాలు

వాషింగ్టన్, సెప్టెంబరు 1

ఇరాన్‌కు 50 ఎఫ్-15 చార్టర్ విమానాలు 30 ఎఫ్-14 ఫైటర్‌లను అమెరికా అమ్మనున్నదని "ఏవియేషన్ వీక్" పత్రిక వెల్లడించింది.

వచ్చే నెలలో పెంటగన్ ప్రతినిధివర్గం యీ విషయమై ఇరాన్ వెళ్లి చర్చిస్తుంది.

తప్పక చూడండి!
విజయవాడ: వికోలాల్లో
164 వ రోజు
ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
తాత-మనవడు
దర్శకత్వం: కె.రాఘవ
కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: దాసరి నారాయణరావు
తారకరామారావు

సెప్టెంబర్ 6 విడుదల!
కృష్ణకిషోర్ ప్రొడక్షన్స్
మమత
కథ, దర్శకత్వం కె.వి.శేఖర్
సంగీతం: బి.చంద్రశేఖరరెడ్డి
జ్యోతిరవీంద్ర

సంయుక్త
150 వ రోజు
అన్నపూర్ణ సినీ ఎంటర్‌ప్రైజెస్
శారద
దర్శకత్వం కె.విశ్వనాథ్ B.sc.,
నిర్మాత పి.రాఘవరావు
సంగీతం: చక్రవర్తి
జోతిరవీంద్ర VIJAYA

సెప్టెంబర్ 7 విడుదల! ఉదయం ఆటతో
నిరుద్యోగం
ఉద్యోగమా బ్రదర్!
నువ్వేదో అక్షరాలు పొరపాటు పడుతున్నావ్.
నిరుద్యోగం అను! ఎక్కడపడితే అక్కడ చూడొచ్చు!
శ్రీసాయి టాకీస్ కంబైన్స్
మైనరుబాబు
కె.విశ్వనాథ్ సంగీతం: తాతినేని ప్రకాశరావు
ఘనవిజయం

మీరు సైకిళ్ళు త్రొక్కి పనికి పోయి వచ్చేటప్పుడు మీరు విటమిన్ల గ్లూకోస్ కోల్పోతారు!
మీరు కోల్పోయే శక్తిని గ్లాక్సోస్-డి భర్తీ చేస్తుంది
పని సమయాల్లోనే గాక ఇతర వేళల కూడా మీరు చాలా శ్రమించవలసి ఉంటుంది. ఈ అదనపు శ్రమ కోసం అదనపు శక్తి కావాలి.
గ్లాక్సోస్-డి మీకు అదనపు శక్తి నిస్తుంది. ఇది పీల్చేది, తినే కలది.
మీరు ఆలసట చెందినపుడు కాఫీలోగాని లేక యథాతథంగా రెండు చెంచాల గ్లాక్సోస్-డి తీసుకోండి. వెంటనే నూతన శక్తి పొందగలరు.
విటమిన్ డి కాల్షియం ఫాస్ఫేట్ మరియు నైట్రోఫాస్ఫేట్‌తో శక్తివంతం చేయబడింది
గ్లాక్సోస్-డి®
తక్షణ శక్తి కోసం
dCP/GL/24 to:

అందరి అభినందనలు అందుకొంటూన్న
60 వ రోజు
అంజలీ పిక్చర్స్ కంబైన్స్ సమర్పించు
భక్త తుకారాం
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం: వి.మధుసూదనరావు
నిర్మాత సంగీతదర్శకుడు ఆదినారాయణరావు
లక్ష్మీ ఫిలింస్
LAKSHMI

విశాలాంధ్ర విద్యా సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: సి. రాఘవాచారి, ముద్రణ స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ. R. No. 1138/57